

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక — నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 104 వెల : 4 పేజీలు : 08 బుధవారం 12 - 08 - 2026

## చంద్రుడిపై శాశ్వత స్థావరం

### భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

- మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని నాసా ఆహ్వానం
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద స్థావరం ఏర్పాటుకు ప్రణాళిక
- చంద్రయాన్-3 విజయంతో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు
- ఆర్టెమిస్ ఒప్పందం కింద సహకారం మరింత విస్తరణ
- ఇస్రో గగన్‌యాన్, స్పేస్ విజన్ 2047కు కొత్త ఆశలు



**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 11 :** చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన 'మూన్ బేస్' కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది. చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ - మిగతా 2 లో

## భారత్‌లోకి యాపిల్ పే




2 లో..

- అక్టోబర్‌లో సేవలు షురూ!
- తొలి దశలో యూపీఐ సదుపాయం అందుబాటులో ఉండకపోవచ్చు
- వీసా, మాస్టర్‌కార్డ్ కార్డులతోనే చెల్లింపులకు అవకాశం
- ప్రముఖ బ్యాంకులతో యాపిల్ చర్చలు

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం



- ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం : మోదీ
- 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 11 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. - మిగతా 2 లో

## త్వరలో రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లు

- ఫీల్డ్ ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- రూ.10, రూ.20 పాలిమర్ నోట్ల క్షేత్రస్థాయి ప్రయోగాలకు కేంద్రం ఆమోదం
- ప్రయోగాత్మకంగా వంద కోట్ల చొప్పున నోట్లను జారీ చేయనున్న ఆర్‌బీఐ
- ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లతో పాటే ఇవి కూడా చెలామణి
- కాగితపు నోట్ల కంటే ఎక్కువ కాలం మన్నడమే పాలిమర్ నోట్ల ప్రత్యేకత
- జారీకి పట్టే సమయం, ఖర్చుపై ఇంకా స్పష్టత లేదని వెల్లడి

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 11 :** దేశంలో త్వరలో పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం - మిగతా 2 లో




## ఓల్డ్ సిటీ పనుల్లో వేగం

- రద్దీకి తగ్గట్లుగా కొత్త కోచ్‌ల కొనుగోలు
- మెట్రో రివ్యూలో రేవంత్ రెడ్డి ఆదేశం
- మెట్రో రైలుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- మెట్రో రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్‌లు కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు
- డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ చర్చ



**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 11 :** హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్‌పై ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మెట్రో రైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్‌లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని చెప్పారు. మెట్రో విస్తరణకు కోసం పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణీకుల - మిగతా 2 లో

## తెలంగాణలో 73 లక్షల ఓట్లు పోయినట్టే




- తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి
- తెలంగాణలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ప్రాథమిక అంచనా
- ఇప్పటి వరకు 2.64 కోట్ల ఎస్ఐఆర్ ఫామ్ ల డిజిటలైజేషన్ పూర్తి
- జాడ తెలియని ఓటర్ల సంఖ్య 11.25 లక్షలు

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 11 :** తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ భారీ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు. సేకరించిన సమాచారంలో ఇప్పటి వరకు దాదాపు 2.64 - మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి



**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 11 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొ న్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్య ంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించు కుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపిం చారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ - మిగతా 2 లో



## 158 గ్రామాలకు తొలిసారి రహదారి సౌకర్యం

- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పవన్ ఆదేశం
- మరో 158 ఆవాసాలకు తొలిసారి రహదారి సౌకర్యం
- ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 11 :** రాష్ట్రంలోని చిట్టచివరి గ్రామానికి సైతం రోడ్డు సౌకర్యం కల్పించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ - మిగతా 2 లో

## ఆక్వా రంగానికి 'పవర్' ఊరట



- రూపాయిన్నరకే విద్యుత్
- పాలకొల్లులో ఆక్వా రైతుల కృతజ్ఞత సభ
- పాలకొల్లులో ఆక్వా రైతుల భారీ బహిరంగ సభ
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 11 :** విద్యుత్ సబ్సిడీపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆక్వా రైతులు భారీ బహిరంగ సభ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆక్వారైతులకు యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకు అందించడం శు భపరిణామమని రైతులు తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు - మిగతా 2 లో

## పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ

- జాతీయ సగటు కంటే మెరుగైన వృద్ధి
- జాతీయ సగటును మించి ఏపీ ఆర్థిక వృద్ధి నమోదు
- 2025-26లో 9.9 శాతానికి చేరిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు
- వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతి
- ఎల్ నినో ప్రభావంపై సీఎం చంద్రబాబు ఆందోళన
- సంక్షోభంలోనూ 15% వృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఆదేశం



**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 11 :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి పథంలో పయనిస్తోంది. జాతీయ వృద్ధి రేటును అధిగమించి, వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్రం మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 9.9 శాతానికి చేరుకున్నట్లు జులై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రణాళికా విభాగం అధికారులు ఈ నివేదికను సమర్పించారు. నివేదిక ప్రకారం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
బుధవారం 12 - 08 - 2026

# కరువు తాండవిస్తుంటే.. వరుణ యాగాలా?

**ప్రభుత్వ సొమ్ముతో యజ్ఞాలు చేయడం సిగ్గుచేటు: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నకిరేకల్: ఆగస్టు 11 (వార్త వేకువ) :** రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొని ప్రజలు, రైతులు నీటి కోసం అల్లాడుతుంటే నాగార్జునసాగర్‌లో వరుణ యాగం పేరుతో ప్రభుత్వ సొమ్ముతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు యజ్ఞాలు చేయడం సిగ్గుచేటని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. మంగళవారం నకిరేకల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఉంటుందని ముందుగానే చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కాళేశ్వరం నుంచి శ్రీశైలం, నాగార్జునసాగర్ వరకు అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోలేకపోయారని, గ్రామాల్లోని చెరువులను కూడా నింపలేని దుస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్, నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ, సూర్యాపేట ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తెలంగాణకు రావాల్సిన నీటిని ఇతర రాష్ట్రాలకు తరలించకుండా రైతులు, ప్రజల అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. గతంలో 2001–02లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి కరువు పరిస్థితులు వచ్చాయని, ఇప్పుడు మరోసారి గురు–శిష్యుల పాలనలో కరువు తాండవిస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఎమ్మెల్యేలు కళ్లు తెరిచి రాష్ట్రానికి వచ్చే నీటిని రైతాంగానికి అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. హైకోర్టు పలుమార్లు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. సింగిల్ విండో ఎన్నికలను నామినేషన్ పద్ధతిలో నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఎన్నికల్లో గెలవలేమనే భయంతోనే ఇలాంటి విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 24, 12, 8 గంటల విద్యుత్ సరఫరా అంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. లైన్ బ్రేక్, ఎల్‌సీ వంటి కారణాలు చెబుతూ విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టేసి ప్రజలను మోసం చేయడం కాకుండా వారి సమస్యలను పరిష్కరించాలని చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి**



**వెల్దండ ఆగస్టు 11 (వార్త వేకువ) :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో అప్పల గున్నమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గున్నమ్మ మృతి బాధాకరం, ఆమె కుటుంబానికి మరణాన్ని తట్టుకునే శక్తిని కలిగించాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. తక్షణ కర్చులకు గాను రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కండేయుడు, వావిళ్ళ కొండల్ యాదవ్, ఉడుత శివ, ఎగిరిశెట్టి శివ ఎర్రల సైదయ్య అనుముల శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అమ్మవారి కళ్యాణ మహోత్సవం



**ఎల్ బి నగర్ నియోజకవర్గం ఆగస్టు 11(వార్త వేకువ):** హయత్ నగర్ మండల కార్యాలయం ఆవరణలో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్ మరియు దేవాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న అమరేందర్ రెడ్డి




**మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ ఆగస్టు 11(వార్త వేకువ) :** జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడ మరియు బాలాపూర్ డివిజన్లలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన పలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, గజ్జెల రామచందర్, మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్ధాల శ్రీశైలం, వంగేటి మధుసూదన్ రెడ్డి, రాజేష్ ఠాకూర్, ఓం ప్రకాష్, ఎం. శ్రీనివాస్, రావుల లింగం, దాసరి కిరణ్, మైత్రి ఆనంద్, బల్వంత్ రెడ్డి, తాడ్కల నితీష్ కుమార్, ప్రశాంత్, సాయి కుమార్, వారికుపాల శ్రీకాంత్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, జార్జ్ శ్రీశైలం, చింతపట్ల పవన్, సూరి, మేకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 11 (వార్త వేకువ) :** మణుగూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో, విద్యార్థులు క్రమశిక్షణతో, చదవాలని, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సామాజిక అవగాహన పెంపొందించుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం మణుగూరులోని జడ్.పి.హెచ్.ఎస్, కో–ఎడ్యుకేషన్ పాఠశాలలో ఉదయం విద్యార్థులతో కలిసి ప్రార్ధన గీతంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేకంగా నిర్వహించిన సామాజిక అవగాహన కార్యక్రమం ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులతో, మమేక మయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

**ప్రభుత్వ శాఖలపై విద్యార్థులకు అవగాహన**

ప్రభుత్వ శాఖలు ఎలా పనిచేస్తాయి? ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తాయి? అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల పాత్ర ఏమిటి? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీడీవో, ఎంఆర్ఓ, పోలీస్, ఫైర్, వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీ తదితర ప్రభుత్వ శాఖల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవల గురించి విద్యార్థులకు, వివరించారు. ఎంఆర్ఓ శాఖ ద్వారా భూములు, రెవెన్యూ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలు అందించే విధానం గురించి, వివరించారు. ఎంపీడీవో కార్యాలయం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామ పంచాయతీల సమన్వయం వంటి అంశాలను విద్యార్థులకు తెలియ జేశారు.

పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, చట్టాల అమలులో నిర్వహించే బాధ్యతలను, ఫైర్ శాఖ అగ్ని ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే రక్షణ చర్యలను వివరించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిరక్షణ, అత్యవసర వైద్య సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు వంటి ప్రజా సేవలు అందుతున్న తీరును వివరించారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి ప్రభుత్వంలోని ప్రతి శాఖ ప్రజలకు సేవ చేయడమే ప్రధాన, లక్ష్యంగా, పనిచేస్తుందని, విద్యార్థులు, భవిష్యత్తులో, బాధ్య తాయుత మైన పౌరులుగా ఎదగాలంటే ప్రభుత్వ వ్యవస్థ, ప్రజా సేవలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొని, వారితో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యా యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదు

**దళిత సంఘాల మండల ప్రతినిధి గద్దల రామకృష్ణ**



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 11 (వార్త వేకువ) :** అశ్వాపురం మండలంలో దళిత జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని కేసులు, వేధింపులకు పాల్పడటం సరికాదని దళిత సంఘాల ప్రతినిధి గద్దల రామకృష్ణ, అన్నారు. జర్నలిస్టులకు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యక్తులు చట్టపరంగా వివరణ కోరవచ్చన్నారు. అంతేకానీ జర్నలిస్టులను భయపెట్టే విధంగా వ్యవహరించడం తగదన్నారు. దళిత జర్నలిస్టులను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారనే భావన కలిగేలా ఉండకూడదన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను తమ దళిత ప్రజా సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సందర్భంగా, దళిత సంఘాల మండల ప్రతినిధి గద్దల రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ, దళిత జర్నలిస్టులపై వేధింపులు కొనసాగితే సంఘాలన్నీ ఐక్యంగా స్పందిస్తారని, తెలుపుతూ ప్రజల పక్షాన వారధిగా నిలబడి ప్రశ్నించే జర్నలిస్టులపై తప్పుడు ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టడం హేయమైన చర్యని, సమాజంలో ఇలాంటి విధానాలు సరైనవి కాదని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలని ఆయన, చెప్పారు. ఉన్నతాధికారులు, ఈ అంశంపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని గద్దల రామకృష్ణ పేర్కొన్నారు.

# భూగర్భ జల సంరక్షణకు జలసిరి

**- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**





**చౌటుప్పల్, ఆగష్టు11(వార్త వేకువ) :** భూగర్భ జల సంరక్షణ కోసం జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో బుధవారం ప్రారంభించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు సర్పంచ్ జువ్వి నర్సింహ్మా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షపు నీరు వృధా కాకుండా, భూగర్భంలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా, నీటి మట్టాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. భూగర్భంలో నీటిమట్టం పెంపొందించడం ఇంకుడు గుంతలతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచుల ఫోరం



**తుర్కపల్లి, ఆగస్టు 11 (వార్త వేకువ) :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ మరణించడంతో ఆయన కుటుంబానికి 40 వేల రూపాయలు, ప్రజాతంత్ర జర్నలిస్టు ముత్రాజుపల్లి చంద్రం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేష్, బొత్త రాములు, ధూప్ సింగ్ నాయక్ ,రాజారాం నాయక్, సీతరాజు, సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, గుండా సిద్ధులు, సతీష్ కుమార్, సోన్నాయిల రఘు, రజిని సురేందర్ నాయక్, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, డొంకన రేణుక వెంకటేష్, పాంగల పవనిత బాలకృష్ణ ,పిఎసిఎస్ డైరెక్టర్లు గుగులోతు హనుమంతు నాయక్, పల్లె పహాడ్ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు

# వైరా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం.



**వైరా ఆగస్టు 11 (వార్త వేకువ) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గ అత్యవసర సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశం పగిడి కత్తుల ఏదయ్య మాదిగ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కందికట్ల విజయ మాదిగ మరియు విశిష్ట అతిధులుగా తోరుగంటి అంజయ్య మాదిగ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు పాల్గొని వివిధ మండలాల ఇన్చార్జీల నుండి వివరాలను తీసుకొని గ్రామ మండల కమిటీ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే బృహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరు గ్రామా మరియు మండల కమిటీల నిర్మాణాలను ప్రతిష్టంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గం లో ఉన్న నాయకులు తోల సురేష్ కోట కోటి కారువంచి వెంకన్న కొండూరి రాజేష్ బాబు మాగంటి ఎంగాల నరేష్ కంచర్ల వెంకటేశ్వర్లు నాగభూషణం ప్రభు భాస్కర్ అయినాల బాలయ్య వీరన్న కనకం జనార్ధన్ ముఖ్య నాయకత్వం పాల్గొని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు...





**చౌటుప్పల్, ఆగష్టు12 (వార్త వేకువ)** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల కళాశ్రీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజున లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవా అధ్యక్షులు ఎండి అత్ హర్ పాషా అధ్యక్షత వహించగా, లైన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా రీజియన్ చైర్ పర్సన్ సంజీవరెడ్డి, జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడానికి డాక్టర్ వై.సూర్యశ్రీ, డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ అవ్వరు శ్రీనివాస్ ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు మేరకు పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఆహారంలో ఐరన్, పోలిక్ యాసిడ్, కాల్షియం వంటి మందులను వైద్యుల సూచనల ప్రకారం వాడాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు స్వచ్ఛమైన త్రాగునీరు, పోషకాహారం, తగిన విశ్రాంతి మరియు పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని తెలియజేశారు. అధిక రక్తపోటు, రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి, కాళ్లు, అధికంగా వాపు, చూపు మస్కబారడం లేదా బిడ్డ కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రతి గర్భిణికి సురక్షితమైన గర్భాదరణ ఆరోగ్యకరమైన ప్రసవం మరియు తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులు సహకరించాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి బత్తిని రఘు, నాంపల్లి రమేష్ గుప్తా, తిరందాసు జగన్ నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గొపగోని లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సిలివేరు మంగయ్య, వనం రాజు, సంపూర్ణ చారి, పోలోజు రాజు, పోలోజు శ్రీనివాస చారి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు 'శ్రీ సైన్స్ మోడ్రన్ స్కూల్'లో ఘనంగా బోనాల సంబరాలు



**కొత్తూరు, ఆగస్టు 11 (వార్త వేకువ) :** స్థానిక కొత్తూరులోని శ్రీ సైన్స్ మోడ్రన్ స్కూల్‌లో బోనాల పండుగ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణాన్ని సాంప్రదాయబద్ధంగా అలంకరించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో తలపై బోనాలతో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, విద్యార్థుల నృత్యాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా. వి. శివకుమార్, డైరెక్టర్ వి. అక్షిత, ప్రిన్సిపాల్ జ్యోతి, మరియు వైస్ ప్రిన్సిపాల్ సుకన్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. వి. శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాలను, పండుగల విశిష్టతను తెలియజేయడానికే ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. డైరెక్టర్ అక్షిత, ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను పాఠశాలలో ఇంత ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అఖండ మహా మృత్యుంజయ యాగం

**సమృద్ధిగా వర్షాలు కురవాలని మహాశివునికి పూజలు**




**చౌటుప్పల్, ఆగష్టు11 (వార్త వేకువ) :** లోక కళ్యాణం కోసం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యాగం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేద మూర్తులచే శాస్త్రోక్తంగా యాగం నిర్వహించి పూర్ణా హుతి సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు ఆయు రారోగ్యాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ శ్రీ సోమనాథ మహర్షికి, మహా శివుడికి పూజలు నిర్వహించారు. మహర్షికి హారతి పట్టి భజనలు చేశారు. మనోయోగ సాధన చేసిన వారికి ఆయురారోగ్యాలు లభిస్తాయని వివరించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. శ్రీ సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ, కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుభాష్ చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్, కోశాధికారి ఊర కృష్ణమూర్తి, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి

**విద్యార్థులకు యూనిఫాం ల పంపిణీ ఇందిరమ్మ ఇండ్ల సందర్శన**






**చౌటుప్పల్, ఆగష్టు11 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండల పరిధి పంతంగి గ్రామంలోని హైస్కూలును మంగళవారం జెడ్పి సీఈవో శోభారాణి సందర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్ పంపిణీ చేశారు. స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అదేవిధంగా గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత ఏఈ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీడీవో శ్రీలత, గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్ మరియు పంచాయతీ కార్యదర్శి పద్మజ, హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మంత్రి టీజీ భరత్**

**రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు మరింత చేరువ**

**దేవనగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత..**

**పరిశ్రమలతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**



**కర్నూలు :** 25వ వార్డు దేవనగర్‌లో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కర్నూలు జిల్లాకు పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని చెప్పారు. దేవనగర్‌లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నిర్మాణ దశలో ఉండి నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో కమ్యూనిటీ హాల్‌ను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కేసీ కెనాల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కర్నూలు నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన నాయకత్వంలో కర్నూలు నగరం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

**ఇంతియాజ్ బాషా హత్య బాధాకరం**

టీడీపీ నాయకుడు ఇంతియాజ్ బాషా హత్య ఘటనపై మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతియాజ్ బాషా మృతి ఎంతో బాధాకరమన్నారు. ఈ హత్య కేసులో ఇప్పటికే ఒక నిందితుడిని పోలీసులు పట్టుకున్నారని, మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు. ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులు చర్యలు చేపడుతున్నారని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటివి పునరావృతం అవ్వకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడంతో పాటు కర్నూలు నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణ, రీ--సర్వే పనులను వేగవంతం చేయాలి

**పెండింగ్ నోటీసులన్నీ శనివారం లోగా పంపిణీ చేసి విచారణలు పూర్తి చేయాలి**

**బియాండ్ SLA, 22A కేసులను ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**రీ--సర్వేలో పెండింగ్ ఫైళ్లను గడువులోగా పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత ఏఈఆర్ఓలు, బీఎల్ఓలతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, నోటీసుల పంపిణీ, విచారణల పురోగతి, రెవెన్యూ, రీ సర్వే, సంబంధించిన ఆశలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులన్నింటినీ సంబంధిత ఓటర్లకు శనివారం లోగా తప్పనిసరిగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల పంపిణీ పూర్తయిన వెంటనే విచారణలను నిర్వహించి, ప్రతిరోజూ నిర్దేశిత సంఖ్యలో విచారణలు పూర్తి చేసేలా ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట అదనపు లాగిన్లు, సిబ్బందిని వినియోగించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఏఈఆర్ఓ రోజుకు 250 వరకు విచారణలు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. విచారణ అనంతరం సంబంధిత వివరాలను దీూ యాప్‌లో ఎలాంటి జాప్యం లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విచారణకు సంబంధించిన గ్రూప్ ఫొటో, అటెండెన్స్ షీట్, 2002 ఓటర్ల జాబితా ూ×= ఎక్స్‌ట్రాక్ట్, నిబంధనల ప్రకారం సమర్పించిన గుర్తింపు/ఆధార పత్రాలను తప్పనిసరిగా దీూ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. విచారణ పూర్తయిన తర్వాత కూడా వివరాలు, పత్రాలు అప్‌లోడ్ చేయకుండా పెండింగ్‌లో ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్ల వయస్సు, జనన తేదీ ఆధారంగా అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత వయస్సు వర్గాలకు వర్తించే స్వీయ, తల్లిదండ్రుల ఆధార పత్రాలను పరిశీలించి మాత్రమే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ఓటర్ల పేర్లలో స్పెల్లింగ్ పొరపాట్లు ఉన్న సందర్భాల్లో సంబంధిత దరఖాస్తుదారుడి నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని, నిబంధనల ప్రకారం సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పెండింగ్ ఫిర్యాదులను ఈ వారంలోనే పరిష్కరించాలి**

22A, బియాండ్ SLAతో పాటు గత వారం నుంచి వచ్చిన పెండింగ్ ఫిర్యాదులపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. గత వారం వచ్చిన కేసులను ఈ శనివారం లోగా పూర్తి చేయాలని, ప్రస్తుత పెండింగ్ మళ్లీ వచ్చే వారానికి వాయిదా పడకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పెండింగ్ వివరాలపై రోజువారీ నివేదికను స్పష్టంగా రూపొందించాలని, అందులో గత వారం పెండింగ్, ఈ వారం కొత్తగా వచ్చినవి, పరిష్కరించినవి, ప్రస్తుత పెండింగ్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. బియాండ్ ూౄూ కేసులకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి రోజువారీ పురోగతిని తెలియజేయాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా పనితీరును సమీక్షిస్తూ, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. రీ--సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో మొత్తం 157 గ్రామాలను రీ--సర్వే ప్రక్రియలోకి తీసుకోగా ఇప్పటివరకు 134 గ్రామాల ప్రక్రియ పూర్తయిందని, మరో 23 గ్రామాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాల ప్రక్రియను వేగవంతం చేసి దశలవారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 264 గ్రామాల్లో సుమారు 1.83 లక్షల పాస్‌బుక్కుల పంపిణీ పూర్తయి 97 శాతం పురోగతి సాధించినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పాస్‌బుక్కుల పంపిణీని కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని, ఈ వారంలో కనీసం 5 నుంచి 6 గ్రామాల ప్రక్రియను పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని ఆదేశించారు. ఎ=ూ లాగిన్‌లో కనీసం 10 గ్రామాలను ముందుకు



తీసుకెళ్లడంతో పాటు లాగిన్‌లో 6, లాగిన్‌లో 2, 13వ మరియు 14వ నోటిఫికేషన్ల కింద చెరో 4 గ్రామాల ప్రక్రియను పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించారు. నుంచి ఫైళ్లు అందిన తర్వాత తహసీల్దార్ స్థాయిలో అనవసర జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయానికి ఫైలు వచ్చిన తర్వాత 20 రోజులు దాటితే వెంటనే చర్యలు తీసుకోవాలని, 30 రోజులు దాటిన కేసులపై సంబంధిత అధికారులు కలెక్టరేట్‌కు వచ్చి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ఫైళ్లను పెండింగ్‌లో ఉంచే అధికారులపై నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన క్రమశిక్షణ చర్యలు చేపడతామని హెచ్చరించారు. డాటెడ్ ల్యాండ్స్, పట్టా భూములు, ఇనాం భూములు, ఖాతాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణానికి సంబంధించిన వ్యత్యాసాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సాంకేతిక కారణాలతో ఫైళ్లు తిరిగి వెనక్కి వెళ్లకుండా సంబంధిత అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. రీ--సర్వే ప్రక్రియలో వేగంతో పాటు నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో భూ వివాదాలు, రీ--గ్రీవెన్స్‌లకు తావులేకుండా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ అరుణ దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనూరాధ, రామ సుబ్బయ్య, తాహాశిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# 100 మీటర్ల జాతీయ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ

**దేశభక్తి, జాతీయ ఐక్యతకు కర్నూలు ప్రజల ఘన చాటింపు**

**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**





**కర్నూలు :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు సారథ్యంలో మంగళవారం కోట్ల సర్కిల్ నుంచి కొండారెడ్డి కోట వరకు 100 మీటర్ల జాతీయ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జాతీయ జెండాపై తమ గౌరవాన్ని, దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అడ్వ. క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. 100 మీటర్ల తిరంగా కేవలం ఒక జాతీయ పతాకం మాత్రమే కాదని, దేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా "ఒక జెండా – ఒక దేశం – ఒకే భారతం" అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కర్నూలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగా ర్యాలీని విజయవంతం చేసినందుకు డీసీసీ అధ్యక్షుడు అడ్వ. క్రాంతి నాయుడు బోయ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు, నవ్యాంధ్ర విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపోగు రాజు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి ఐతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిటీ అధ్యక్షులు డాక్టర్ అలీ ఖాన్, విద్యార్థి సంఘాల నాయకులు ఇమాంవలి, బాల మద్దయ్య, రాము, విజయ భాస్కర్, డిసిసి కమిటీ నాయకులు షేక్ మాలిక్ భాష, వెల్దుర్తి శేషయ్య, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, వార్డు ఇన్చార్జిలు షేక్ షబ్బీర్, జావీద్ భాష మొదలగువారు పాల్గొన్నారు.

# సంక్షేమం – అభివృద్ధి లక్ష్యం

**నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**కేతావరం, పుడిచేర్ల గ్రామాలలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**ఓర్వకల్ :** మండలం లోని కేతావరం,పుడిచెర్ల,గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కి టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేతావరం, పుడిచర్ల గ్రామంలో రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు . కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు . గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసిన పరిస్థితుల్లోనూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదల సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్, అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ వంటి కీలక సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగ అనసూయ, ఎమ్ ఈ ఓ ఓంకార్ యాదవ్, ఈ ఓ ఆర్ డి శాంతయ్య, పంచాయతీ రాజ్ ఏ ఈ సురేంద్ర నాథ్ రెడ్డి,నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గోవింద్ రెడ్డి,ఓర్వకల్లు మండలం టీడీపీ అధ్యక్షులు దుగ్గపాటి నాగిరెడ్డి, నాయకులు, పుల్లారెడ్డి, శివన్న, రాజన్న, బాలిరెడ్డి, రామకోటేశ్వరావు, సి యేసేపు,నన్నూరు ఖాజామియ్య, విజయుడు, సర్కార్,అయూబ్, అబ్దుల్లా,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ఇంటింటికీ ప్రచారం

**నందవరం :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, గౌరవ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సూచనలతో కూటమి మరియు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నందవరం మండలం లో మాచపురం గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధే ధ్యేయంగా.. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసేలా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు :** నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు నగరంలో పచ్చదనాన్ని మరింత పెంచేలా ఉద్యానవనాలను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం ఆయన పరిమళ నగర్ ఉద్యానవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ విధానంలో 37 పార్కులు, సాధారణ నిధులతో 8 పార్కులు, సీఎస్ఆర్ నిధులతో మరో 2 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే సాధారణ నిధులతో మరో 14 పార్కుల్లో ఆధునికీకరణ పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ఉద్యానవనాల అభివృద్ధి, నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. అంతకుముందు సుంకేసుల రోడ్డులోని రాయల్ టవర్స్ వద్ద డ్రైనేజీ సమస్యను, గురు రాఘవేంద్ర నగర్‌లో తాగునీటి సమస్యను కమిషనర్ పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇంస్పెక్టర్లు మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నీటి నాణ్యత పరీక్షలకు ఆధునిక పరికరం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు :** నగరంలో తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు పోర్టబుల్ మల్టీ పారామీటర్ వాటర్ క్వాలిటీ అనలైజర్ (బహుళ పరామితుల నీటి నాణ్యత విశ్లేషణ పరికరం)ను కొనుగోలు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నూతన పరికరాన్ని కమిషనర్ చల్లా ఓబులేసు పరిశీలించి, దాని పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరికరం ద్వారా నీటి నమూనాలను సేకరించి, వివిధ నాణ్యతా ప్రమాణాలను వేగంగా పరీక్షించవచ్చని అధికారులు కమిషనర్‌కు వివరించారు. పరికరం పోర్టబుల్ కావడంతో అవసరమైన ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడికక్కడే నీటి నాణ్యతను పరీక్షించే అవకాశం ఉంటుంది. ప్రజలకు అందుతున్న తాగునీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య వేదింపులకు భర్త ఆత్మహత్యయత్నం



**కర్నూలు :** భార్య వేదింపులకు భర్త ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన కర్నూలు లో చోటుచేసుకుంది. కర్నూలు నగరంలోని శివప్ప నగర్ కు చెందిన మారెప్ప, మారెమ్మ దంపతులకు ఐదుగురు సంతానం. ఇందులో పెద్ద కొడుకు రామాంజీ(26) ఐదు సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కుర్వోడు గ్రామానికి చెందిన రెడ్డప్ప కూతురు సుజాత తో పెళ్లి జరిగింది. వీరిద్దరికి ఒక కుమారుడు ఉన్నాడు. పెళ్లి అయిన 20 రోజులుకు జాతర ఉండడంతో కర్నూలు నుంచి కుర్వోడు కు సుజాత, రామాంజీ వెళ్లారని మారెప్ప తెలిపారు. అప్పటి నుంచి కర్నూలు కు సుజాత రాలేదని రామాంజీ కుటుంబ సభ్యులు తెలిపారు. రామాంజీ వారి తల్లిదండ్రుల నుంచి 40 లక్షల రూపాయలు తీసుకుని కుర్వోడు లో స్థిరంగా ఉండాలని ఒత్తిడి చేస్తుందని మారెప్ప తెలిపారు. ఈవిషయంలో సుజాత బళ్లారి కోర్టు లో కేసు వేసిందన్నారు. భార్య ఒత్తిడి తట్టుకోలేక భర్త రామాంజీ కర్నూలు లో సోమవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకొగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై కర్నూలు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రామాంజీ కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కోడలు నుంచి రక్షణ కల్పించాలని వారు కోరారు.

# వ్యసనాన్ని వదలండి ఆనందంగా జీవించండి

**ఓర్వకల్ ఎమ్మార్వో విద్యాసాగర్**

**వ్యసన విముక్తి పోస్టర్లను ఆవిష్కరణ చేసిన : ఎమ్మార్వో**




**కర్నూలు :** నషా ముక్త భారత్ అభియాన్ మిషన్ స్పందన ఆధ్వర్యంలో వికసిత భారత్ దిశగా ఒక ముందడుగు దాది ప్రకాశమని పుణ్య స్మృతిలో 10 కోట్ల విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం పోస్టర్లను మంగళవారం రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్వో విద్యాసాగర్ చేతుల మీదుగా వికసిత భారత్ దిశగా ఒక ముందడుగు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విద్యాసాగర్ మాట్లాడుతూ చైతన్యవంతమైన పౌరులు బలమైన సమాజం వ్యసనాన్ని వదలండి ఆనందంగా జీవించండి యోగా జీవన విధానాన్ని అవలంబించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి మాదక ద్రవ్య రహిత భారత దేశమే మనందరి ధ్యేయం సుమారు సంవత్సరానికి మూడు మిలియన్ల మరణాలు వ్యసన సంబంధిత కారణాలవల్ల కలుగుతున్నాయని మాదకద్రవ్యాలు వ్యసనం కుటుంబ కలహాలకు ప్రధాన కారణం, త్రాగుడు వలన కుటుంబ ఆదాయంలో 20 నుండి 30% ఖర్చు చేస్తున్నారని, యువతపై ప్రభావం ఎక్కువగా 15 నుండి 30 సంవత్సరాల వయసుగల వారిపై పడుతుంది. వ్యసనలా యొక్క దుష్ప్రభావాలను ప్రతి ఒక్కరు గమనించి మాదక ద్రవ్యరాహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములై వికసిత భారత దిశగా ముందుకు తీసుకుపోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓం శాంతి సిబ్బంది, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గ్రూప్-1 జవాబు పత్రాలపై దర్యాప్తు పూర్తి

**ధర్మాసనానికి నివేదికలు అందించిన సిట్**

**గ్రూప్-1 జవాబుపత్రాల మూల్యాంకనంలో**

**అక్రమాలపై తుది నివేదికను దాఖలు చేసిన సిట్**

**నివేదికలోని వివరాలను పరిశీలించిన ధర్మాసనం**

**విచారణ సెప్టెంబర్ 1కి వాయిదా**



గ్రూప్-1 పరీక్ష సమాధాన పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తును పూర్తి చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం హైకోర్టుకు తన తుది నివేదికను సమర్పించింది. మరోవైపు, కీలక పదవుల్లో ఉన్న అధికారులను ప్రాధాన్యత లేని పోస్టులకు బదిలీ చేయాలన్న హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సమర్థించింది. అలాగే, హైకోర్టు ఈ కేసు విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేసింది.రెండో అభిప్రాయం కోసం సమయం: వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై దర్యాప్తు జరిపి, సీల్డ్ కవర్‌లో తుది నివేదికను దాఖలు చేశామని సిట్ హైకోర్టుకు తెలిపింది. 736 మంది అభ్యర్థులకు సంబంధించిన జవాబుపత్రాల విషయంలో ఫోరెన్సిక్ ఆడిట్‌ను పూర్తి చేశామని పేర్కొంది. తొమ్మిది మంది అభ్యర్థుల జవాబుపత్రాల విషయంలో రెండో అభిప్రాయం (సెకండ్ ఒపీనియన్) అడిగామని, అందులో ఇద్దరి నివేదికలు మాత్రమే వచ్చాయని, మరో ఏడుగురి విషయంలో నివేదిక రావాల్సి ఉందని పేర్కొంది. ఆ ఏడుగురి విషయంలో వచ్చే వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు సిట్ మరికొంత సమయం కోరింది.వివరాలను పరిశీలించిన ధర్మాసనం: సిట్ కోర్టుకు అందజేసిన వివరాలను పరిశీలించిన ధర్మాసనం, దీనికి సంబంధించిన విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేసింది. మరోవైపు, తుది నివేదికలోని అంశాలను పరిశీలించేందుకు అభ్యర్థుల తరపు న్యాయవాదులకు అవకాశం కల్పించాలని కోరడంతో ధర్మాసనం అందుకు అంగీకరించింది. అభ్యర్థుల తరపు న్యాయవాదులు కోరితే సిట్ నివేదికల జిరాక్స్ కాపీలను వారికి ఇవ్వాలని రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)ను ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డి. రమేష్, జస్టిస్ ఆలపాటి గిరిధర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.వివరాలు బయటపడితే దర్యాప్తుపై ప్రభావం: గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై దాఖలైన అప్పీళ్లపై ధర్మాసనం విచారణ జరుపుతుంది. సిట్ అధిపతి, సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్, పీపీ ఎం. లక్ష్మీనారాయణ కోర్టుకు వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సిట్ ఇచ్చిన నివేదికను పొందేందుకు అభ్యర్థులు అర్హులని, అందుకు సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని వాదించారు. అయితే, నివేదికను పొందేందుకు మాత్రమే అభ్యర్థులు అర్హులని, నివేదికకు జత చేసిన దస్త్రాలను పొందేందుకు అనర్హులని పేర్కొన్నారు. అవి బయటపడితే క్రిమినల్ కేసు దర్యాప్తుపై ప్రభావం పడుతుందని అన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి స్పందిస్తూ, కోర్టుకు సమర్పించిన నివేదికను రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదన్నారు. పరీక్షలో పాల్గొన్న అభ్యర్థుల తరఫున న్యాయవాదులు జంపని శ్రీదేవి, షేక్ షానవాజ్ స్పందిస్తూ, అప్పీళ్లపై ఇదే కోర్టులోని మరో బెంచ్ 90 శాతం విచారణను పూర్తి చేసిందని, ఈ నేపథ్యంలో అప్పీళ్లను అక్కడికే పంపాలని కోరారు. ఈ మేరకు అనుబంధ పిటిషన్ వేశామని వారు తెలిపారు. ధర్మాసనం స్పందిస్తూ, తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది.

# హైదరాబాద్‌లో ప్రతి ముగ్గురిలో ఒకరి ఓటు గల్లంతు కారణాలు అనేకం

**సర్‌లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ గడువు సోమవారంతో పూర్తి**

**హైదరాబాద్ నగరంలో 1.14 కోట్ల నుంచి 71 లక్షలకు తగ్గిన ఓట్లు**

**అక్టోబరు 19న తుది ఓటరు జాబితా వెల్లడి**



రాజధాని నగరంలో ఓటర్ల సంఖ్యకు భారీగా కోత పడింది. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ గడువు సోమవారంతో పూర్తైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల ఎన్నికల అధికారులు గణాంకాలను విడుదల చేశారు. వీటి ప్రకారం మూడు జిల్లాల పరిధిలోని 28 నియోజకవర్గాల్లో 1.14 కోట్ల మంది ఓటర్లు ఉండగా నేడు ఆ సంఖ్య 71 లక్షలకు తగ్గింది.వీరిలో అనేక మంది రెండు, మూడు నియోజకవర్గాల్లో ఓటర్లుగా ఉండటం, చనిపోవడం, చిరునామా మారడం వంటి కారణాలతో ఓ మోస్తరుగా ఓట్లు రద్దయ్యాయి. అయితే ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగివ్వని నేపథ్యంతో అధికారులు లక్షల మంది ఓటరు గుర్తింపు కార్డులను రద్దు కేటగిరీలో చేర్చారు.ఓటర్ల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో : ప్రతి ముగ్గురిలో ఒకరి కంటే ఎక్కువ మంది ఓట్లు గల్లంతవుతున్నాయి. దీనిలో పౌరుల నిర్లక్ష్యమూ స్పష్టంగా కనిపిస్తోంది. అనేక మంది ఓటర్లు వారికి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను అధికారులకు తిరిగివ్వలేదు. ఆగస్టు 17న ఓటరు జాబితా ముసాయిదాను వెల్లడించనున్నారు. ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో సరి చూసుకోవచ్చు.సెప్టెంబరు 16లోపు బదులివ్వొచ్చు : రెవెన్యూ అధికారి కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసులు, వార్డు ఆఫీసుల నోటీసు బోర్డుల్లో అతికించే జాబితాలోనూ ఓటర్ల పేర్లను చెక్ చేసుకోవచ్చు. అదే రోజు నుంచి పేర్లలోని దోషాలు, మ్యాపింగ్ జరగని ఓటర్లకు నోటీసుల జారీ మొదలవుతుంది. సెప్టెంబరు 16లోపు ఓటర్లు ఆ నోటీసులకు సమాధానమివ్వాలి. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదేని ఓ కార్డుతో నోటీసుకు జవాబివ్వొచ్చు. చివరగా అధికారులు అక్టోబరు 19న తుది ఓటరు జాబితాను వెల్లడిస్తారు.ఓటర్లుగా 57 శాతమే నగరానికి సంబంధించి మూడు జిల్లాల పరిధిలో 1.23 కోట్ల జనాభా ఉంది. ప్రస్తుతం లెక్కతేలిన ఓటర్లు 71 లక్షలు ఉన్నారు. అంటే జనాభాలో 57 శాతం మంది ఓటర్లుగా ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారుగా 90 శాతం మంది ఓటర్లుగా ఉండటం గమనార్హం.మళ్లీ నమోదు చేసుకోవాల్సిందే ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన రోజు నుంచే కొత్త ఓటర్ల నమోదు మొదలవుతుంది. ఫారం-6లో వివరాలు నింపడంతో పాటు మరెక్కడా ఓటరుగా నమోదు కాలేదనే డిక్లరేషన్‌పై సంతకం చేసి ఇవ్వాల్సి ఉంటుంది.నగరంలో సగం మంది వారే హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలకు 10 చోట్ల 40 శాతానికిపైగా ఓట్లు గల్లంతు కానున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఎనిమిదిలో మూడింట 40 శాతానికి పైగా ఓట్లు రద్దయ్యాయి. సంఖ్యాపరంగా చూసుకుంటే శేరిలింగంపల్లిలో 3.29 లక్షల ఓట్లు, ఎల్బీనగర్‌లో 2.7 లక్షలు, మహేశ్వరంలో 2.35 లక్షల ఓట్లు రద్దవడం గమనార్హం.సొంతూళ్లలో ఓటును కొనసాగించేందుకు : ఈ ప్రాంతాలన్నీ పాత గ్రేటర్ హైదరాబాద్‌లోని శివారు నియోజకవర్గాలు. తెలంగాణలోని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఉద్యోగం కోసం వచ్చి స్థిరపడ్డ ఉద్యోగులు, కార్మికులు అక్కడ ఎక్కువ సంఖ్యలో ఉంటారు. ప్రధాన హైదరాబాద్ నగరంలోనూ సుమారుగా సగం మంది ఓటర్లు వారే ఉంటారు. ఈ నేపథ్యంలో అనేక మంది ఓటర్లు తమ సొంతూళ్లలో ఓటును కొనసాగించుకొనేందుకు ఇష్టపడ్డారు.దీంతో హైదరాబాద్‌లో రద్దు చేసుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో రాజధానిలోని ఓట్ల సంఖ్య సుమారు సగం తగ్గిందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలో 5 స్థానాలుండగా అత్యధికంగా ఉప్పల్ నియోజకవర్గంలో 39.95 శాతం ఓట్లు రద్దయ్యాయి.ఎన్యూమరేషన్ పత్రాలు అందలేదు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగిచ్చిన వారి ఓట్లు ముసాయిదాలో ఉంటాయని, తిరిగివ్వని వారి ఓట్లు రద్దయినట్లే అని అధికారులు చెబుతున్నారు. అయితే సుమారు 20 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఇళ్లకు అందలేదు. ఓటరు సర్వే జరగుతున్న క్రమంలోనే బీఎల్‌వోలు 100 శాతం ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేసినట్లు ఆన్‌లైన్‌లో రికార్డు చేశారు. కాగా ప్రతి నియోజకవర్గంలోనూ వేల మందికి ఎన్యూమరేషన్ పత్రాలు అందలేదు. ఇదేంటని అడిగితే, 'మీ పత్రాలు కనిపించడం లేదు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి' అని ఉచిత సలహాలిచ్చారు. ఈ క్రమంలోనే బీఎల్‌వోల నిర్లక్ష్యంతోనే చాలా మంది ఓట్లు గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది.

# జలాశయాలకు తగ్గిన వరద ప్రవాహాలు

**ఇక ఎగువ రాష్ట్రాల్లో కురిసే వానలపైనే ఆశలు**

**ఎగువన వర్షాలు కురిస్తేనే మన ఆయకట్టుకు నీరు**

**పూడిక కారణంగా 80.5 టీఎంసీలకు పడిపోయిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం**

**ప్రాజెక్టులు నిండితేనే ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశం**



ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపుర్ రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటి నిల్వలతో కళకళలాడుతున్నా వచ్చే నీటిలో సగం కూడా దిగువకు వదలట్లేదు. ఈ నెలలో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసే వర్షాలపైనే తెలంగాణలోని ఆయకట్టు భవిష్యత్తు చాలా కీలకంగా ఆధారపడి ఉంది. ఆలమట్టిలోకి సోమవారం మధ్యాహ్నం 90 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా ఇందులో సగం కూడా నారాయణపుర్ ప్రాజెక్టుకు వదలలేదు. 35 వేల క్యూసెక్కులతో జలవిద్యుదుత్పత్తి : నారాయణపుర్ రిజర్వాయర్ నుంచి 35 వేల క్యూసెక్కులు మాత్రమే దిగువకు వదులుతున్నారు. ఆలమట్టిలో 129.72 టీఎంసీలకు గాను 124.9, నారాయణపుర్‌లో 37.64 టీఎంసీలకు గాను 37.57 టీఎంసీల నీరు ఉంది. ఈ రెండింటిలో కలిపి ప్రస్తుతం కేవలం ఐదు టీఎంసీలకు లోపే ఖాళీ ఉంది. అయినా 90 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తే 35 వేల క్యూసెక్కులను మాత్రమే బయటకు వదిలారు. ప్రియదర్శిని జూరాలకు 35 వేల క్యూసెక్కులు వస్తే దిగువకు జలవిద్యుదుత్పత్తి ద్వారా 23వే ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మరో 5 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోతల పథకాలు, జూరాల కుడి ఎడమ కాల్వల నుంచి మళ్లిస్తున్నారు.ప్రవాహం పెరిగితేనే పాజెక్టుల్లో కళ శ్రీశైలం ప్రాజెక్టులో 215.8 టీఎంసీలకు గాను 182.6 టీఎంసీల నిల్వ ఉంది. 23,445 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులు కిందికి విడుదల చేస్తున్నారు. తుంగభద్రలో 105 టీఎంసీలకు గాను 80 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 42,450 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఈ సమయంలో అటు ఆలమట్టి, ఇటు తుంగభద్రలోకి ప్రవాహం పెరిగితేనే శ్రీశైలం నిండటంతోపాటు నాగార్జునసాగర్‌లో కూడా నీటి నిల్వలు పెరుగుతాయి.శ్రీరామసాగర్‌లోకి 16 వేల క్యూసెక్కులే : గోదావరిలో కూడా అన్ని రిజర్వాయర్లలోకి ప్రవాహాలు చాలా మేరకు తగ్గాయి. శ్రీరామసాగర్‌లోకి ప్రస్తుతం 16,417 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. ప్రస్తుతం 42 టీఎంసీలు ఉండగా, మరో 38.5 టీఎంసీలు వస్తే గానీ ఈ ఎస్సారెస్పీ నిండే అవకాసం లేదు. రిజర్వాయర్ నిండితేనే ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. పూడిక కారణంగా ఎస్సారెస్పీ రిజర్వాయర్ సామర్థ్యం 80.5 టీఎంసీలకు పడిపోయింది. ఎగువన మహారాష్ట్రలోని జైక్వాడిలో నీటినిల్వ పూర్తి స్థాయిలో ఉండటంతో వచ్చే 10 వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువన ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు వదులుతున్నారు. నిజాంసాగర్‌లోకి 4 వేలు, ఎల్లంపల్లిలోకి 5,800 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది.

# తెలంగాణలో మావోయిస్టు భావజాలం మళ్లీ జీవం పోసుకోకుండా చూస్తాం డీజీపీ సీవీ ఆనంద్

**3 రోజుల పర్యటనలో భాగంగా కర్రెగుట్టలను సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్**

**లొంగిపోయిన 23 మంది మావోయిస్టులకు రూ.2 కోట్ల ఆర్థిక సాయం అందజేత**

**కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ**



మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలను డీజీపీ సీవీ ఆనంద్ సోమవారం తొలిసారి సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ కగార్' వల్ల దేశంలో మావోయిస్టులను అణచివేసినట్లు తెలిపారు. ఎప్పుడూ తుపాకీ చప్పుళ్లు , మందు పాతర పేలుళ్లు మాత్రమే విన్న ఆ ప్రాంతం, తొలిసారి జాతీయ గీతాన్ని ఆలపించింది. అశాంతితో నిండిన ఆ ప్రాంతంలో మొదటిసారి శాంతికపోతాలు గాల్లోకి ఎగిరాయి. 50 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కర్రెగుట్టలకు వెలుగు రేఖ తీసుకొస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. కర్రెగుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా డీజీపీ సీవీ ఆనంద్ తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల ప్రాంతాన్ని సందర్శించారు. గుట్టలపై పామునూరులో నివాసం ఉంటున్న గొత్తికోయల కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కర్రెగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. పామునూరు, చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రోడ్డును పరిశీలించి అక్కడ జాతీయ జెండా ఎగురవేసి, శాంతి కపోతాలను గాల్లోకి వదిలారు.తెలంగాణలో మావోయిస్టు భావజాలం మళ్లీ జీవం పోసుకోకుండా చూస్తాం డీజీపీ సీవీ ఆనంద్ ఆ భావజాలం తిరిగి జీవం పోసుకోకుండా చూస్తాం 'ఆపరేషన్ కగార్' తర్వాత రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని, లొంగిపోయిన వారి కోసం పునరావాస చర్యలు చేపడుతున్నామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఆ భావజాలం తిరిగి జీవం పోసుకోకుండా చూస్తామన్నారు."ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు భావజాలానికి అంతం పలికాం. ప్రధాన కారణం మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్స్ ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, లేదా లొంగిపోవడం. ఆయుధాలతో సహా లొంగిపోయిన వారికి దానికి తగ్గట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి పునరావాస కార్యక్రమాలు చేపడుతున్నాయి. వారిపైన ఉన్న రివార్డు సొమ్మును వారికే అందజేస్తున్నాం. లేని వారికి ఆర్థికంగా చేయూతనిస్తున్నాం" – సీవీ ఆనంద్, తెలంగాణ రాష్ట్ర డీజీపీ.పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని డీజీపీ ఆనంద్ తెలిపారు. మావోయిస్టుల కంచుకోటగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా, మరికొందరు లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డీజీపీ వెల్లడించారు. 5 దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని కర్రెగుట్టలకు వెలుగు రేఖలు రాబోతున్నాయని డీజీపీ ఆనంద్ స్పష్టం చేశారు."ఇకపై ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ ప్రాంతంలో దాదాపుగా 50 గ్రామాలున్నాయి. ఈ ప్రాంతమంతా అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయింది. ఇక్కడ పాఠశాలలు, ఆస్పత్రులు లేవు. నేడు ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం" డీజీపీ సీవీ ఆనంద్.లొంగిపోయిన వారికి రూ.2 కోట్ల ఆర్థిక సాయం ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులతో ములుగు జిల్లాలో డీజీపీ సమావేశం అయ్యారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పని చేసిన సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవి ఆయన ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా 23 మందికి రూ.2 కోట్ల ఆర్థిక సాయాన్ని, ఆరోగ్య కార్డులను అందజేశారు.

# తిరుమలకు సరికొత్త హంగులు

**రూ.900 కోట్ల ప్రాజెక్టులకు 'బ్రహ్మోత్సవ ముహూర్తం'ద.సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు,**

**శంకుస్థాపనలు..ఆయా నిర్మాణాలను వేగవంతం చేసిన టీటీడీ.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**

**పర్యవేక్షణలో శరవేగంగా సాగుతున్న పనులు**



శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను సెప్టెంబరు 15 నుంచి అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మొదటిరోజు స్వామివారికి పట్టు వస్త్రాలను సీఎం చంద్రబాబు సమర్పిం చనున్నారు. తిరుమలలో పలు కీలక ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేపట్టనున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పర్యవేక్షణలో రూ.900 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర మ్యూజియం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునికీకరించారు. ఇందుకుగానూ టీసీఎస్ సంస్థ రూ.145 కోట్ల విరాళం అందించింది. స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ వినియోగించి 3డీ, 7డీ అత్యాధునిక హంగులతో టీసీఎస్ 14, మ్యాప్ సిస్టమ్స్ 5 కలిపి మొత్తం 19 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. దీన్ని ప్రారంభించనున్నారు.టీటీడీ, ఐవోసీఎల్ సంయుక్తంగా కాకులమాను తిప్పవద్ద రూ.12.85 కోట్లతో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మించి ట్రయల్ రన్ నిర్వహిస్తున్నాయి. బెంగళూరుకు చెందిన జీపీఎస్ రెన్యూవబుల్స్ సంస్థ ఆధ్వర్యంలో దీన్ని నిర్మించారు. ఈ ప్లాంట్ నుంచి పైప్‌లైన్ ద్వారా వకుళమాత అన్నప్రసాద కేంద్రానికి బయోగ్యాస్ పంపుతున్నారు. తిరుమల పాపవినాశనం నూతన రోడ్డును ప్రారంభించవచ్చు.రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ భక్తుల సౌకర్యార్థం రూ.27.5 కోట్ల విలువైన 25 ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చేందుకు అంగీకరించారు. తిరుమలలో ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. రిలయన్స్ సంస్థ 50 మంది డ్రైవర్లను నియమించి, వారికి జీతభత్యాలు చెల్లించనుంది.ఇతర దాతలు అందించిన ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రారంభించే అవకాశం ఉంది.తిరుమలలోని ప్రస్తుతం ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రం పక్కనే రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలో రూ.120 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏఐ ఇంటిగ్రేటెడ్ హైటెక్ కిచెన్ భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. స్థానిక ఎల్‌పీజీ గ్యాస్ ప్లాంట్‌ను రింగ్ రోడ్డుకు తరలించే పనులు కూడా జరుగుతున్నాయి.శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ ప్రారంభించి 310 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, టీటీడీ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బంగారు నాణేన్ని తయారు చేయించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ నాణేన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.అలాగే, తిరుపతిలో భక్తుల కోసం నిర్మించిన 'శ్రీపాదం', 'అచ్యుతం' వసతి సముదాయాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. సుమారు రూ.600 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ సముదాయాలు 10,000 మంది భక్తులకు వసతి కల్పించవచ్చు.

# హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం

**లాభం లేకుండా కలప సరఫరాకు పవన్ ఆదేశం.హస్త కళాకారులకు నాణ్యమైన కలప సరఫరాపై**

**పవన్ సమీక్ష.కేవలం నిర్వహణ ఖర్చులకే కలప అందించాలని ఆదేశం..రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో**

**క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు.దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా**

**నిలవడమే లక్ష్యం**



రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల' ఏర్పాటుపై సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ. కలప సేకరణ, రవాణా, నిల్వకు అయ్యే వాస్తవ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ చేతివృత్తుల వారికి ముడిసరుకును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ముడిసరుకు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులకు ఈ వుడ్ బ్యాంకులు ఒక భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కళాకారుల ఉత్పత్తి వ్యయం తగ్గి, వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు.రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక, సెట్టిగుంట, మాధవమాల, ఉదయగిరి, బొబ్బిలి వంటి ఆరు ప్రధాన కేంద్రాల్లో ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. కొండపల్లి బొమ్మలకు అవసరమైన తెల్లపొనికి, ఏటికొప్పాక హస్తకళలకు వినియోగించే అంకుడు, బొబ్బిలి వీణల తయారీకి వాడే పనస, రోజ్‌వుడ్ వంటి కలపను ఈ బ్యాంకుల ద్వారా సరఫరా చేస్తారు. అలాగే, రాజమండ్రి సెంట్రల్ వుడ్ బ్యాంకులో వెదురు, టేకు వంటివి అందుబాటులో ఉంటాయి. అరుదైన కలప జాతుల లభ్యతను మ్యాపింగ్ చేసి, వాటిని అటవీ నర్సరీలలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని పవన్ అధికారులను ఆదేశించారు.

# రూ.700 కోసం హత్య రెండు గంటల్లోనే ఛేదించిన పోలీసులు

**దేశ రాజధాని ఢిల్లీలో ఘటన..ప్రధాన నిందితుడు సహా ముగ్గురి అరెస్ట్**

**హత్యకు ఉపయోగించిన కత్తి, ఇతర సాక్ష్యాలు స్వాధీనం**



ఢిల్లీలో కేవలం రూ. 700 కోసం తలెత్తిన చిన్న వివాదం ఒక వ్యక్తి దారుణ హత్యకు దారితీసింది. అయితే, ఈ కేసును ఢిల్లీ పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం.. రోహిణి జిల్లా భరత్ విహార్‌కు చెందిన ముకేశ్ యాదవ్ (30) అనే వ్యక్తిపై ఆదివారం బేగంపూర్ విహార్ సమీపంలో కొందరు దుండగులు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని తొలుత అగ్రసేన్ ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స నిమిత్తం ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముకేశ్ సోమవారం తెల్లవారుజామున 2:18 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడి సోదరుడు సతీశ్.. ప్రధాన నిందితుడైన సచిన్ అలియాస్ సాగర్ వద్ద రూ. 700 అప్పుగా తీసుకున్నాడు. ఈ డబ్బు తిరిగి ఇవ్వాలని సచిన్.. సతీశ్‌ను నిలదీయగా, ముకేశ్ కల్పించుకున్నాడు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో, ఆగ్రహంతో ఊగిపోయిన సచిన్ తన స్నేహితులతో కలిసి ముకేశ్‌పై కత్తితో దాడి చేసినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది.హత్య జరిగిన రెండు గంటల్లోనే రంగంలోకి దిగిన పోలీసులు, ఏసీపీ సార్థక్ త్యాగి నేతృత్వంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ ప్రారంభించారు. టెక్నికల్ సర్వైలెన్స్ సాయంతో స్థానిక ప్రాంతాలతో పాటు ఓయో హోటళ్లలో తనిఖీలు నిర్వహించి ప్రధాన నిందితుడు సచిన్ (29)తో పాటు పంకజ్ (23), అభిషేక్ (22)లను అరెస్టు చేశారు.నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్, దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు రోహిణి అదనపు డీసీపీ సతీశ్ కుమార్ తెలిపారు. ప్రధాన నిందితుడు సచిన్‌కు పాత నేర చరిత్ర ఉందని, అతడిపై గతంలోనే 10 దొంగతనం కేసులు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
బుధవారం 12 - 08 - 2026

# పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా. ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.

**కరాచీ హల్వా అంటే ఏమిటి?**

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

**దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే**

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

**కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు**

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.

# రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం. రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

# పరీక్షల్లో ఎప్పుడూ అమ్మాయిలే టాపర్స్‌గా ఎందుకు ఉంటారో తెలుసా? అసలు సీక్రెట్ ఇదే





ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పరీక్ష.. ఈ పేరు వినగానే విద్యార్థులకు ఆకలి, నిద్ర వెంటనే దూరమైపోతాయి. %టాూాజ,ాఖజ% పరీక్షలు రాసిన చాలా మంది విద్యార్థుల అనుభవం ఇలాగే ఉంటుంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బాలుర శాతం కంటే బాలికల శాతం అధికంగా ఉంది.నిజానికి, ఈ ఒక్క ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మాయిలు మంచి ఫలితాలతో అబ్బాయిలను అధిగమించడం గమనార్హం. దీనిని బట్టి చూస్తుంటే.. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ ప్రిపేర్ అయి మెరుగైన మార్కులు సాధించడంలో విజయం సాధిస్తున్నారనేది కాదనలేని సత్యం. ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా చదువుతారు. వారు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు. ముఖ్యంగా పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ వారి పూర్తి దృష్టి చదువుపైనే ఉంటుంది. అమ్మాయిలు తక్కువ మార్కులు వస్తే లేదా ఫెయిల్ అయితే ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో అని ఆందోళన చెందుతారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకే అమ్మాయిలు ఎంత కష్టం వచ్చినా కష్టపడి చదివి, మంచి మార్కులు తెచ్చుకుని పరీక్షల్లో రాణిస్తారు. మరోవైపు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా భావిస్తారట. స్కోరు తక్కువగా ఉంటే, తమ తల్లిదండ్రులు కూడా అందరూ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ కారణాలన్నింటి వల్ల చదువులో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందుంటున్నారు. దీనిని బట్టి చూస్తే అమ్మాయిల ఆలోచన ధోరణి కారణంగానే వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదం చేస్తుందని చెప్పవచ్చు.

# వేసవి నుంచి ఉపశమనం కోసం దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ రోజు దక్షిణ భారతదేశంలోని 5 బడ్జెట్ ఫ్రెండ్లీ హిల్ స్టేషన్ల గురించి తెలుసుకుందాం వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం..

1 / 6

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

2 / 6

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ాు% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ాు% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

3 / 6

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

4 / 6

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

5 / 6

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

**సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు**

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?**

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి



పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్ల ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయవచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.

# రష్యా నుంచి భారత్‌కు డైరెక్ట్ ట్రైన్

**కొత్త రైల్వే కారిడార్‌పై ప్రతిపాదన రూట్ మ్యాప్ ఇదే**





సముద్ర రవాణా మార్గాల్లో రోజురోజుకూ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రమాదాలను, అంతరాయాలను అధిగమించేందుకు రష్యా సంచలన ప్రత్యామ్నాయ ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. హిందూ మహాసముద్రానికి నేరుగా ప్రాప్యత సాధించడంతో పాటు భారతదేశానికి నేరుగా సరుకుల రవాణాను సులభతరం చేసేందుకు ఒక నూతన భూమార్గ రైల్వే కనెక్షన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను రష్యా పరిశీలిస్తోంది. రష్యా ఉప ప్రధాని మరాత్ ఖుస్నుల్లిన్ అంతర్జాతీయ వార్తా సంస్థ 'టాస్' కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. రష్యా నుండి ప్రారంభమయ్యే ఈ ప్రతిపాదిత రైల్వే నెట్‌వర్క్ తుర్క్మెనిస్తాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌ల మీదుగా సాగి హిందూ మహాసముద్రం, భారత భూభాగానికి అనుసంధానమయ్యే అవకాశాలను విశ్లేషిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ ఇంధన రవాణాలో 25 శాతం చమురు, 20 శాతం ఎల్ఎన్‌జీ కి రవాణా మార్గంగా ఉన్న హార్ముజ్ జలసంధి, నల్ల సముద్రాన్ని కలిపే బోస్ఫరస్ జలసంధి వంటి సున్నితమైన సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే ఈ ప్రతిపాదన యొక్క ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది. భారత్‌తో వాణిజ్య పరమైన, వ్యూహాత్మక అనుసంధానాన్ని పెంపొందించే ఏ భూమార్గాన్నైనా అత్యంత ఆచరణాత్మకమైనదిగా పరిగణిస్తామని ఖుస్నుల్లిన్ స్పష్టం చేశారు. ఈ కారిడార్ సాకారమైతే, ప్రమాదకరమైన జలమార్గాలకు ప్రత్యామ్నాయంగా రష్యా-భారత్‌ల మధ్య వస్తువుల రవాణా వేగవంతం కావడమే కాకుండా రష్యా యొక్క రవాణా భద్రత గణనీయంగా పెరుగుతుంది. అంతేకాకుండా.. భవిష్యత్తులో ఈ మార్గం ద్వారా ఇరు దేశాల మధ్య పర్యాటక రంగ అభివృద్ధికి, ప్రయాణికుల రాకపోకలకు కూడా మార్గం సుగమం కావచ్చు.భారత్‌కు 100 శాతం సుంకాల దడ.. రష్యా ఆంక్షల బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం.. అసలేంటిది.. అయితే ప్రణాళిక దశలోనే ఉన్న ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చడానికి విస్తృతమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు బహుళ దేశాల మధ్య బలమైన రాజకీయ సమన్వయం అవసరమవుతుంది. ప్రస్తుతం రైలు మార్గాలు, టిక్కెట్ ధరలు లేదా ప్రారంభ తేదీల వంటి వివరాలు ఏవీ ఖరారు కాలేదని.. కేవలం సముద్ర రవాణా ముప్పు నుండి రక్షణ పొందే వ్యూహాత్మక అడుగుగా మాత్రమే దీనిని భావించాలని రష్యా తెలిపింది.ఇదిలా ఉంటే రష్యా-భారత్ ప్రత్యామ్నాయ కారిడార్లకు సంబంధించి ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడాంప్పటికే టెస్టింగ్ దశలో ఉంది. ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ అంటే ఏమిటి అనేది రష్యా, ఇరాన్, భారత్‌ల మధ్య సరుకుల రవాణాను వేగవంతం చేసేందుకు రూపుదిద్దుకున్న 7,200 కిలోమీటర్ల సుదీర్ఘ బహుళ-మోడల్ (మల్టీ-మోడల్) రవాణా నెట్‌వర్క్. ఇందులో నౌకలు, రైలు మార్గాలు, రోడ్డు మార్గాలు కలసి ఉంటాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఒకే నిరంతర మార్గంగా ఇంకా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ఈ కారిడార్ పాక్షికంగా (విడతల వారీగా) మాత్రమే నడుస్తోంది భారత్‌లోని ముంబై నుండి ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ చాబహార్ ఓడరేవుల వరకు సముద్ర మార్గం.. అలాగే అక్కడ నుండి రష్యా వరకు రోడ్డు, కొన్ని రైలు మార్గాల ద్వారా ఇప్పటికే సరుకుల రవాణా (ట్రయల్ రన్స్) జరుగుతోంది. ఇరాన్‌లోని రష్త్ మధ్య ఉన్న సుమారు 160 కిలోమీటర్ల రైల్వే లింక్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఈ లింక్ పూర్తయితేనే రైలు మార్గం ద్వారా రష్యాకు అంతరాయం లేని అనుసంధానం ఏర్పడుతుంది. ఈ రైల్వే మార్గాన్ని పూర్తి చేసి, కారిడార్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి భారత్, రష్యా, ఇరాన్ దేశాలు ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ ముఖ్యాంశాలు.. రవాణా మార్గం: ఈ మార్గం భారతదేశంలోని ముంబై పోర్ట్ నుండి ప్రారంభమై, ఇరాన్‌లోని చాబహార్ బందర్ అబ్బాస్ పోర్టులకు సముద్ర మార్గం ద్వారా చేరుకుంటుంది. అక్కడి నుండి ఇరాన్ మరియు కాస్పియన్ సముద్రం మీదుగా రష్యాలోని అస్ట్రాఖాన్, మోస్కో నగరం వరకు విస్తరించి ఉంటుంది. సమయం, వ్యయం ఆదా: సంప్రదాయ సూయజ్ కాలువ మార్గంతో పోలిస్తే, ద్వారా సరుకుల రవాణా సమయం 40% (సుమారు 40 రోజుల నుండి 20-25 రోజులకు) తగ్గుతుంది. అలాగే రవాణా వ్యయం దాదాపు 30% వరకు ఆదా అవుతుంది. చాబహార్ పోర్ట్ ప్రాముఖ్యత: ఇరాన్‌లోని చాబహార్ పోర్ట్ అభివృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇది పాకిస్తాన్‌తో సంబంధం లేకుండా ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, రష్యా మరియు మధ్య ఆసియా దేశాలకు రవాణా సదుపాయాన్ని అందిస్తుంది. ప్రస్తుత పరిస్థితి: ఈ కారిడార్ ద్వారా ఇప్పటికే కొన్ని ప్రయోగాత్మక సరుకు రవాణాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఇరాన్‌లో మిగిలి ఉన్న కొన్ని రైల్వే లింక్‌ల (ఉదాహరణకు రష్త్-ఆస్తారా రైల్వే లైన్) నిర్మాణాన్ని వేగవంతం చేయడం ద్వారా పూర్తిస్థాయి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రష్యా, ఇరాన్, భారత్ కృషి చేస్తున్నాయి.

# అణు ప్రస్తావన లేకుండానే శాంతి ఒప్పందం ట్రంప్ యూటర్న్



ఇరాన్, అమెరికాల మధ్య కొద్ది నెలలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అణు కార్యక్రమాలు ఆపాలని అమెరికా హెచ్చరించినా ఇరాన్ వెనక్కు తగ్గకపోవడంతో అమెరికా ఇరాన్ పై దాడులు చేస్తోంది. ప్రతి ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా రక్షణ స్థావరాలపై దాడులు చేసింది. అంతేకాకుండా ఎంతో కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేసింది. దీంతో ప్రపంచ దేశాలు ఇంధన సంక్షోభంతో ఇబ్బంది పడ్డాయి. అయితే ఇరు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. అయితే జలసంధిలో నౌకలపై దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. అమెరికా ఇరాన్ పై మళ్లీ దాడులు మొదలు పెట్టింది. ప్రతిగా ఇరాన్ జలసంధిని మూసివేసింది. అమెరికా అధ్యక్షుడు ఎన్ని హెచ్చరికలు చేసినా ఇరాన్ మాత్రం తలొగ్గడం లేదు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగానే కొనసాగుతున్నాయి. దీంతో ముడి చమురు ధర భారీగా పెరిగింది. ఈ యుద్ధం వల్ల అమెరికా కూడా తీవ్రంగా నష్టపోతుంది. అంతేకాకుండా అమెరికాలో కూడా ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. ఇప్పటి వరకు దాడులు చేస్తామని హెచ్చరించిన ఆయన ఇరాన్ తో చర్చలు జరపాలని అధికారులను ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. ాశ్రీంశీ =ఘం చర్చలపై ఇరాన్ సంచలన ప్రకటన.. మళ్ళీ భగ్గుమన్న ముడిచమురు ధరలు.. ఆగని హార్ముజ్ టెన్సన్.. అణు ఒప్పందం లేకుండానే శాంతి ఒప్పందం కుదిరినా ఒకేనని ఆయన భవిస్తున్నారని తెలుస్తోంది. అణు అంశాలు లేకుండానే టెహ్రాన్‌తో ఒప్పందం చేసుకోవాలని ఆయన భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమెరికాలో తగ్గుతున్న ఆయుధ నిల్వలు, మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ట్రంప్ వెనక్కు తగ్గుతున్నట్లు సమాచారం. అందుకే ఇరాన్ తో ఎలాంటి షరతులు లేకుండా హర్మూజ్ జలసంధిని పూర్తి ఓపెన్ చేసేందుకు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి. అణు ఒప్పందం లేకుండా జలసంధి తెరిచేలా డీల్ చేసుకోవాలని ట్రంప్ తన సన్నిహితులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇరాన్ హర్మూజ్ జల సంధి విషయంలో పలు షరతులు విధిస్తోంది. అమెరికా దిగ్బంధనాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించే వరకు హర్మూజ్‌ను తెరవబోమని స్పష్టం చేసింది. శాంతి ఒప్పందానికి సంబంధించి త్వరలోనే ఇరాన్ చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇరాన్‌తో చర్చల విషయంలో తొందరేం లేదని ఓ అమెరికా అధికారి తెలిపారు. టెహ్రాన్‌లో కూడా ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉందని గుర్తు చేశారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే.అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# 15 ఏళ్లకే కోట్లు.. సచిన్ రికార్డు బ్రేక్ చేసిన కుర్రాడి బ్రాండ్ వ్యాల్యూ తెలిస్తే షాకే!

**15 ఏళ్లకే భారత జట్టులోకి వచ్చి సచిన్ రికార్డును బద్దలుకొట్టిన వైభవ్**

**ఒక్కో బ్రాండ్ ఒప్పందానికి కోటి రూపాయలకు పైగా డిమాండ్**

**ఇప్పటికే రూ. 7 నుంచి 10 కోట్ల నికర ఆస్తి.. వేగంగా పెరుగుతున్న సంపాదన**

**కంప్లాన్, గూగుల్ పే వంటి పెద్ద బ్రాండ్లకు అంబాసిడర్‌గా నియామకం**

**ఝార్ఖండ్ ఆరోగ్య శాఖకు కూడా ప్రచారకర్తగా ఎంపిక**




భారత క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్నాడు 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే భారత జట్టులోకి అడుగుపెట్టి, అతి పిన్న వయసులో దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డును వైభవ్ బద్దలుకొట్టాడు. మైదానంలో తన అద్భుత ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ యువ కెరటం, ఇప్పుడు బ్రాండ్ల ప్రపంచంలోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. అతి చిన్న వయసులోనే అతని బ్రాండ్ విలువ కోట్లకు పడగలెత్తింది.ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన తర్వాత వైభవ్ బ్రాండ్ విలువ అమాంతం పెరిగింది. నివేదికల ప్రకారం.. ప్రస్తుతం అతను ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ కోసం కోటి రూపాయలకు పైగా వసూలు చేస్తున్నాడు. ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, దేశవాళీ క్రికెట్, బ్రాండ్ ఒప్పందాల ద్వారా ఇప్పటికే అతని నికర ఆస్తి రూ. 7 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. ఇంత చిన్న వయసులో భారీ వాణిజ్య ఒప్పందాల ఒత్తిడి లేకుండా అతని కుటుంబం జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ప్రముఖ బ్రాండ్లు అతని కోసం క్యూ కడుతున్నాయి.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ పలు పెద్ద బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు. ప్రముఖ స్పోర్ట్స్ పరికరాల సంస్థ 'సరీన్ స్పోర్ట్స్ (ఎస్-ఎస్)'తో అతను ఏడాదికి రూ. 50 లక్షల విలువైన ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ సంస్థ 'వైభవ్ సూర్యవంశీ ఎడిషన్' పేరుతో ప్రత్యేక బ్యాట్లను కూడా మార్కెట్లోకి విడుదల చేసింది. హెల్త్ డ్రింక్ 'కంప్లాన్' కోసం "థోడా ప్లాన్, థోడా కంప్లాన్" యాడ్ క్యాంపెయిన్‌లో నటించాడు. యువతను లక్ష్యంగా చేసుకుని 'గూగుల్ పే' రూపొందించిన యాడ్‌లో తల్లిదండ్రుల అకౌంట్‌కు లింక్ చేసిన యూపీఐని సురక్షితంగా ఎలా వాడాలో చూపించాడు. ఐపీఎల్ సమయంలో సహచర ఆటగాడు ధ్రువ్ జురెల్‌తో కలిసి రెడ్ బుల్ ఛాలెంజ్‌లో కూడా పాల్గొన్నాడు.ఇటీవల, ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం వైభవ్‌ను తమ ఆరోగ్య శాఖకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. రాష్ట్రంలోని యువతకు ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై స్ఫూర్తినిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు జార్ఖండ్ ఆరోగ్య మంత్రి 2026 మేలో ప్రకటించారు. క్రికెట్ ప్రయాణం ఇంకా తొలి దశలోనే ఉన్నప్పటికీ, వైభవ్ మైదానంలోనే కాకుండా వాణిజ్య ప్రపంచంలోనూ ఓ బలమైన శక్తిగా ఎదుగుతున్నాడు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా జీవీ రాజా స్టేడియం

**రూ.100 కోట్లతో భారీ మేకోవర్!**

**కేరళ జీవీ రాజా స్టేడియం అభివృద్ధికి కేంద్ర మంత్రి సురేశ్ గోపీ చొరవ**

**రూ.100 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునరుద్ధరణ**



కేరళ రాజధాని తిరువనంతపురంలోని చారిత్రక జీవీ రాజా స్టేడియం రూపురేఖలు మారనున్నాయి. ఈ స్టేడియంను ఒలింపిక్ పోటీల నిర్వహణకు అనువుగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ చొరవ తీసుకున్నారు. ఇందుకు రూ.100 కోట్లతో భారీ ప్రణాళికను సిద్ధం చేస్తుండగా, ఈ మేరకు కేరళ యూనివర్సిటీ ఉన్నతాధికారులతో ఆయన చర్చలు జరిపారు.సురేశ్ గోపీ ఇటీవల కేరళ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ మోహనన్ కున్నుమ్మల్, యూనివర్సిటీ సిండికేట్ ఫైనాన్స్ సభ్యుడు ఆర్.ఎస్. శశికుమార్‌తో కలిసి స్టేడియంను సందర్శించారు. ఈ స్టేడియం యాజమాన్యం కేరళ యూనివర్సిటీ పరిధిలోనే ఉంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉందని సురేశ్ గోపీ తెలిపినట్లు శశికుమార్ వెల్లడించారు. త్వరలోనే యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఒక మాస్టర్ ప్లాన్, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సురేశ్ గోపీ సానుకూల దృక్పథంతో ఈ స్టేడియం ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.2036 సమ్మర్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ బలంగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఒలింపిక్స్ కోసం అహ్మదాబాద్ నగరాన్ని ప్రధాన వేదికగా ప్రతిపాదించినప్పటికీ, ఈ క్రీడల కోసం తిరువనంతపురంలోని ఈ స్టేడియంను కూడా ఒక ముఖ్యమైన అథ్లెటిక్స్ వేదికగా తీర్చిదిద్దే అవకాశం ఉంది. గతంలో అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చిన ఈ స్టేడియం, కొన్నేళ్లుగా సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరింది. సింథటిక్ ట్రాక్, ఇతర సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1937లో ట్రావెన్‌కోర్ యూనివర్సిటీలో భాగంగా నిర్మించిన ఈ స్టేడియం, దాదాపు తొమ్మిది దశాబ్దాల చరిత్రకు చేరువవుతోంది. కేరళ క్రీడారంగ పితామహుడిగా పేరుగాంచిన కల్నల్ గోదవరం రాజా (జీవీ రాజా) పేరును ఈ స్టేడియంకు పెట్టారు. ఆయన కేరళలో అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

## వినాయకుడి లడ్డుని ఎరగా వేసి రూ. 3. 45 కోట్లు వసూళ్లు

**హైదరాబాద్‌లో భారీ మోసం వెలుగులోకి నిందితుడు అరెస్ట్**



వినాయక చవితి వేడుకల్లో గణనాథుడి లడ్డును భారీ ధరకు వేలంలో దక్కించుకుని వార్తల్లో నిలిచిన ఓవ్యక్తి.. ఆ లడ్డూ తెచ్చిపెట్టిన గుర్తింపుతో అపార్ట్‌మెంట్ వాసుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కోట్ల రూపాయల మోసానికి పాల్పడిన ఘటనా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. విజయవంతమైన వ్యాపారవేత్తగా నమ్మిస్తూ.. అధిక లాభాల ఆశచూపి బాధితుల నుంచి రూ. 3.45 కోట్లకు పైగా సేకరించి పరారైన కొండపల్లి గణేష్ అనే వ్యక్తిపై సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈవోడబ్ల్యూ) పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గచ్చిబౌలిలోని ప్రముఖ మైహోమ్ భుజా అపార్ట్‌మెంట్‌లో నివాసమున్న కొండపల్లి గణేష్.. 2024, 2025 సంవత్సరాల్లో జరిగిన వినాయక ఉత్సవాల్లో మైహోమ్ భుజా గణేశ్ లడ్డూ వేలాల్లో వరుసగా రూ. 29 లక్షలు, రూ. 51.07 లక్షలకు పైగా అత్యధిక ధర చెల్లించి లడ్డూలను దక్కించుకున్నాడు. నగరంలోనే రికార్డు ధరకు లడ్డూను వేలంలో పాడటంతో అతను ఒక్కసారిగా ప్రముఖంగా మారాడు. తాను రియల్ ఎస్టేట్, వైన్ షాపుల (మద్యం) వ్యాపారాల్లో విజయవంతంగా కొనసాగుతున్నానని చెప్పుకుంటూ.. అపార్ట్‌మెంట్‌లో అందరికీ ప్రసాదం పంపిణీ చేసి, ఎంతో ధనవంతుడైన వ్యాపారవేత్తగా నమ్మకం కలిగించాడు. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్ నివాసులతో చాలా సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నాడు. ఆ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని.. తన వ్యాపారాల్లో పెట్టుబడులు పెడితే ప్రతి నెలా 6 శాతం రాబడి ఇస్తానని, అలాగే ప్రతి మూడు నెలలకొకసారి లాభాలు చెల్లిస్తామని తన సహచరుడు బోయినపల్లి కిరణ్‌తో కలిసి కొండపల్లి గణేశ్ పలువురిని నమ్మించాడు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. ఐటీ కారిడార్‌లో రూ. 2 వేల కోట్ల విలువైన భూమిని డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు.. ఇతని మాటలు, విలాసవంతమైన ప్రవర్తనను నమ్మిన సిల్వియా శ్రీనివాస్ రెడ్డి కుటుంబంతో పాటు బొత్స అప్పలనాయుడు, సి. శ్రీకృప, జి. నాగహరీష్, సముద్రాల రవిశంకర్, సముద్రాల సారిత తదితర నివాసితులు కోట్ల రూపాయలను ఇతనికి పెట్టుబడిగా ఇచ్చారు. ఇలా మొత్తంగా అపార్ట్‌మెంట్ నివాసితుల నుంచి గణేష్ సుమారు రూ. 3.45 కోట్లకు పైగా వసూలు చేశాడు. కొద్దిరోజుల పాటు నమ్మించిన గణేష్, ఆ తర్వాత ప్రతీ నెలా ఇవ్వాల్సిన రాబడి లేదా అసలు డబ్బులను తిరస్కరిస్తూ రావడం మొదలుపెట్టాడు. అనుమానం వచ్చిన బాధితులు ఒత్తిడి తీసుకురావడంతో, మైహోమ్ భుజాలోని తన ఫ్లాట్, కార్యాలయాన్ని అకస్మాత్తుగా ఖాళీ చేసి గచ్చిబౌలిలోని మరో అపార్ట్‌మెంట్‌కు మారిపోయాడు. ఆ తర్వాత ఫోన్ కాల్స్‌కు సమాధానం ఇవ్వకుండా ఎవరికీ అందుబాటులో లేకుండా పరారయ్యాడు. తాను మోసపోయానని గ్రహించిన సిల్వియా శ్రీనివాస్ రెడ్డి సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు ఆధారంగా కొండపల్లి గణేష్, బోయినపల్లి కిరణ్‌లపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. లడ్డూ వేలంతో వచ్చిన గుర్తింపును పెట్టుబడిగా పెట్టి చేసిన ఈ ఘరానా మోసం నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది.ప్రస్తుతం సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం కొండపల్లి గణేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.

## తెలంగాణ రైల్వే కనెక్టివిటీకి భారీ బూస్ట్

**రూ. 40 వేల కోట్ల మెగా రైల్వే ప్రాజెక్టులు లైన్లో**



తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు అత్యంత వేగంగా పురోగమిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 40,769 కోట్ల అంచనా వ్యయంతో 21 కీలక రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో సాగుతోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వీటిలో 6 కొత్త రైల్వే లైన్లు, 15 ట్రాక్ డబ్లింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. మొత్తం 2,347 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టులకు సంబంధించి.. గత మార్చి నాటికి 677 కిలోమీటర్ల మార్గాన్ని ఇప్పటికే అందుబాటులోకి తెచ్చామన్నారు. దీనికోసం ఇప్పటివరకు రూ. 12,105 కోట్లు ఖర్చు చేశామని అశ్విని వైష్ణవ్ వివరించారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులలో.. భద్రాచలం మీదుగా మల్కన్‌గిరి నుండి పాండురంగపురం వరకు నిర్మించే 174 కిలోమీటర్ల కొత్త లైన్ (అంచనా వ్యయం రూ. 3,592 కోట్లు), సికింద్రాబాద్ నుండి వాడి వరకు నిర్మించనున్న 3వ మరియు 4వ రైల్వే లైన్లు (అంచనా వ్యయం రూ. 5,000 కోట్లకు పైగా), అలాగే మునీరాబాద్ నుండి మహబూబ్‌నగర్ వరకు నిర్మించనున్న కొత్త లైన్ (అంచనా వ్యయం రూ. 4,000 కోట్లు) అత్యంత కీలకమైనవిగా ఉన్నాయి. ఇవే కాకుండా రాష్ట్రంలో మొత్తం రూ. 4,883 కోట్ల అంచనా వ్యయంతో 118 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు రోడ్ అండర్ బ్రిడ్జిలను కేంద్రం మంజూరు చేసింది. అయితే ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి భూసేకరణ ప్రధాన సవాలుగా మారింది. ప్రాజెక్టులకు అవసరమైన 2,792 హెక్టార్ల భూమిలో ఇప్పటివరకు కేవలం 1,772 హెక్టార్లు (63 శాతం) మాత్రమే సేకరించగా.. మరో 1,020 హెక్టార్ల భూసేకరణ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ముఖ్యంగా భూసేకరణ సమస్యల కారణంగానే గుంటూరు-బీబీనగర్ డబ్లింగ్, ముద్ఖేడ్-మేడ్చల్, మహబూబ్‌నగర్-ధోన్ డబ్లింగ్ ప్రాజెక్టులు, అలాగే 15 ఆర్‌ఓబీ ప్రాజెక్టులు తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నాయని రైల్వే శాఖ స్పష్టం చేసింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు గంటలో ప్రయాణం.. ముంబైకి అయితే రెండు గంటలే..మూడు బుల్లెట్ ట్రైన్ల వివరాలు ఇవే.. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ.. 2014 నుండి 2026 మధ్య కాలంలో తెలంగాణలో 888 కిలోమీటర్ల కొత్త ట్రాక్‌లను అందుబాటులోకి తెచ్చామని, ఇది ఏటా సగటున 74 కిలోమీటర్ల నిర్మాణ వేగానికి సమానమని కేంద్రం నివేదించింది. మౌలిక వసతులతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం ఇటీవల కాలంలో 21 జతల కొత్త రైలు సర్వీసులను తెలంగాణకు కేటాయించారు. వీటిలో చార్లపల్లి టెర్మినల్ నుండి శాలిమార్, కామాఖ్య, తిరువనంతపురం, ముజఫర్‌పూర్ వంటి నగరాలను అనుసంధానించే 10 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి. సరుకు రవాణాను వేగవంతం చేసేందుకు సత్తుపల్లి, సుల్తానాబాద్, తిప్పర్తి, రామగుండం, చిట్యాల్, విష్ణుపురంలలో 6 గతి శక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినళ్లను అందుబాటులోకి తీసుకురాగా.. మరో ఎనిమిదింటికి సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

## 2027 ప్రపంచకప్‌కు అర్హత సాధించిన ఆఫ్ఘనిస్థాన్

**రెండో వన్డేలో ఐర్లాండ్‌పై మూడు వికెట్ల తేడాతో విజయం**

**బంతితో, బ్యాట్‌తో రాణించి విజయాన్ని అందించిన కెప్టెన్ రషీద్ ఖాన్**

**ఐర్లాండ్ బౌలర్ గేవిన్ హోయ్ 4 వికెట్లతో పోరాడినా ఫలితం శూన్యం**

**ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచిన ఆఫ్ఘనిస్థాన్**




ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు 2027 వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఐర్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన రెండో వన్డేలో 3 వికెట్ల తేడాతో విజయం సాధించి ఈ ఘనతను అందుకుంది. కెప్టెన్ రషీద్ ఖాన్ బంతితో, బ్యాట్‌తో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికా దేశాల్లో జరిగే ప్రపంచకప్ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగోసారి తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 47 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో 128 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే, తొమ్మిదో వికెట్‌కు గేవిన్ హోయ్ (36), జై మూంద్రా (31) రికార్డు స్థాయిలో 76 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆఫ్ఘన్ బౌలర్లలో రషీద్ ఖాన్ 3 వికెట్లు పడగొట్టాడు.అనంతరం 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్‌కు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (71) అదిరిపోయే ఆరంభం ఇచ్చాడు. అయితే, ఐర్లాండ్ యువ లెగ్ స్పిన్నర్ గేవిన్ హోయ్ (4/34) అద్భుతమైన బౌలింగ్‌తో ఆఫ్ఘనిస్థాన్‌ను దెబ్బతీశాడు. మధ్య ఓవర్లలో వరుసగా వికెట్లు పడటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది.ఈ క్లిష్ట సమయంలో కెప్టెన్ రషీద్ ఖాన్ (37 నాటౌట్) ఒత్తిడికి తలొగ్గకుండా నిలబడ్డాడు. కీలకమైన ఇన్నింగ్స్ ఆడి మరో 5 ఓవర్లు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఆఫ్ఘన్ శిబిరంలో సంబరాలు మిన్నంటాయి.

వార్త వేకువ

బుధవారం 12 - 08 - 2026

# శంకర్ కొత్త సినిమాపై క్రేజీ టాక్.. అజిత్ రిస్క్ చేస్తున్నాడా..?



90లలోనే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అతి కొద్దిమంది భారతీయ దర్శకుల్లో శంకర్ టాప్‌లో ఉంటాడని తెలిసిందే. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి సూపర్ హిట్స్ అందించిన శంకర్ చాలాకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. రోబో తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు అందుకోని డైరెక్టర్ శంకర్ ఇండియన్ 3 చేయాల్సి ఉండగా పెండింగ్‌లో పడిపోయింది. కాగా ఇప్పుడు శంకర్ కొత్త సినిమా వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ స్టార్ డైరెక్టర్ తమిళ నటుడు అజిత్‌కుమార్‌తో సినిమాకు ప్లాన్ చేస్తున్నాడట. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తర్వాత అజిత్ ప్రస్తుతం అధిక్ రవిచంద్రన్‌తో డేర్ డెవిల్ మూవీ చేస్తున్నాడని తెలిసిందే. కోలీవుడ్ సర్కిల్ కథనాల ప్రకారం అజిత్ నటిస్తోన్న డేర్ డెవిల్ చిత్రం పూర్తి కాగానే శంకర్ సినిమాపై ఫోకస్ పెట్టబోతున్నాడని టాక్ నడుస్తోంది. బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్‌తో చాలా కాలంగా కష్టకాలంలో ఉన్నాడు శంకర్. ఈ స్టార్ డైరెక్టర్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ ఎవశ్రీజుఖితీఙని భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలని ప్లాన్ చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇలాంటి కష్టతర పరిస్థితుల్లో శంకర్‌తో సినిమా చేస్తూ అజిత్ కుమార్ రిస్క్ చేస్తున్నాడేమోనంటూ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. శంకర్ అజిత్ సినిమాతో మళ్లీ ట్రాక్‌లోకి వస్తాడా.. అనేది చూడాలి.

# ప్రభాస్ మూవీలో ఛాన్స్.. మీ టాలెంట్ బయటికి తీయండి!



ప్రభాస్- నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రల్లో కనిపించారు. ప్రస్తుతం ఈ మూవీ సీక్వెల్ పనులతో బిజీగా ఉన్నారు నాగ్ అశ్విన్. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి అదిరిపోయే న్యూస్ చెప్పారు మేకర్స్. ఈ చిత్రంలో మీరు కూడా భాగం అవ్వాలని అనుకుంటున్నారా? ప్రభాస్ మూవీలో ఛాన్స్ కొట్టేయాలనుందా? మరి ఇంకెందుకు ఆలస్యం మీ టాలెంట్ చూపించే వీడియోలను పంపండి. ఈ క్రేజీ ఛాన్స్ కొట్టేయండి అంటున్నారు మేకర్స్. తాజాగా ఈ సీక్వెల్ మూవీలో నటించాలనుకునే వారి కోసం క్యాస్టింగ్ కాల్ వచ్చేసింది. ఈ అరుదైన గోల్డెన్ ఛాన్స్‌ను మీ రెండు చేతులతో ఒడిసి పట్టుకోండి. నటనపై ఆసక్తి, ప్రతిభ ఉన్నవారికి ఎలాంటి షరతులు లేకుండా ఈ మూవీ ఛాన్స్ ఇస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ క్రేజీ ఛాన్స్ కోసం తమ వివరాలను, పోర్ట్‌ఫోలియోలను ఝశ్రీెఐబఅఅజవతీంవఝర్‌ఐఅస్త్రఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ అనే మెయిల్ చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీలోని టాలెంట్ బయటికి తీసి ప్రభాస్ మూవీలో నటించే ఛాన్స్ కొట్టేయండి.



# పాన్ ఇండియా మార్కెట్‌లోకి కిరణ్ అబ్బవరం

తెలుగు యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం ఒకడు. షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ ప్రారంభించి, రాజావారు రాణిగారు' మూవీతో హీరో అయ్యాడు. తర్వాత పలు సినిమాలు చేశాడు గానీ చాలావరకు ఫ్లాపులే. ఎట్టకేలకు 'క' అనే థ్రిల్లర్ సినిమాతో సక్సెస్ అందుకున్నాడు. దీని తర్వాత వచ్చిన 'దిల్‌రుబా' డిజాస్టర్ కాగా.. కె ర్యాంప్, చెన్నై లవ్ స్టోరీ చిత్రాలు సక్సెస్ అయ్యాయి. ప్రస్తుతం ఓ వెబ్ సిరీస్, దర్శకుడిగా ఓ మూవీ చేస్తున్న కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు పాన్ ఇండియా వైడ్ తన అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు. 'ఇంద్రపుత్ర' పేరుతో మూవీని అనౌన్స్ చేశారు. సోమవారం ఈ టైటిల్ ప్రకటిస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. కాటమరాయుడు, గాండీవధారి అర్జున, కుడి ఎడమైతే, కాంతార ఛాప్టర్ 1 సినిమాలకు పనిచేసిన శ్రీకాంత్ పుప్పాల దీంతో దర్శకుడిగా మారుతున్నాడు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా ప్రయత్నం మెచ్చుకోదగిందే గానీ అదెంత వరకు వర్కౌట్ అవుతుందనేది భవిష్యత్తులో తెలుస్తుంది. ఎందుకంటే పోస్టర్ చూస్తుంటే డివోషనల్ స్టోరీలా అనిపిస్తుంది. కానీ ఈ జానర్ ఇప్పుడు పాతబడిపోయింది. అదే టైంలో కిరణ్ మార్కెట్ కూడా టాలీవుడ్ వరకే పరిమితం. ఈ నిర్మాత గతంలో తెలుగు హీరో సుధీర్ బాబుతో 'జటాధర' అని ఓ మూవీ చేస్తే అది ఘోరంగా ఫెయిలైంది. మరి ఈసారి ఏం చేస్తారనేది చూడాలి?



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'ది ఒడిస్సీ'..

## క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లోనే నంబర్ వన్

హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ సినిమా.. ఈ వీకెండ్‌లో ఏకంగా రెండు ప్రతిష్ఠాత్మక రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ముఖ్యంగా నోలన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవడం విశేషం. 'ది ఒడిస్సీ' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వి1.1 బిలియన్ గ్రాస్ వసూళ్లను అందుకుంది. దీంతో ఇప్పటివరకు క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఉన్న 'ది డార్క్ నైట్ రైజెస్' రికార్డును ఈ సినిమా అధిగమించింది. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. చైనా, జపాన్ వంటి కీలక అంతర్జాతీయ మార్కెట్లలో సినిమా పూర్తిస్థాయిలో విడుదల కాకముందే ఈ మైలురాయిని చేరుకుంది. ఈ రెండు మార్కెట్లలో విడుదలైన తర్వాత 'ది ఒడిస్సీ' కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.క్రిస్టోఫర్ నోలన్ సినిమాలకు ఐమ్యాక్స్‌తో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'ది ఒడిస్సీ'తో ఆ బంధం మరో స్థాయికి చేరింది. ఈ సినిమా ఐమ్యాక్స్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ స్క్రీన్ల ద్వారా ఇప్పటివరకు వి289 మిలియన్లు వసూలు చేసింది. దీంతో జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన విజువల్ వండర్ 'అవతార్' జీవితకాలఐమ్యాక్స్ కలెక్షన్స్ అయిన వి271 మిలియన్లను అధిగమించింది. ఇది నోలన్‌కు మాత్రమే కాకుండా ఐమ్యాక్స్ చరిత్రలోనే ప్రత్యేకమైన విజయంగా మారింది. 'ది ఒడిస్సీ'కి ఇంతటి ప్రత్యేకత రావడానికి మరో ప్రధాన కారణం ఉంది. ఈ సినిమా పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరించిన తొలి చిత్రంగా నిలిచింది. భారీ స్థాయి విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు, ప్రకృతి దృశ్యాలను సాధ్యమైనంత అద్భుతంగా చూపించేందుకు నోలన్ ప్రత్యేకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌ను ఉపయోగించారు.థియేటర్లలో ముఖ్యంగా ఐమ్యాక్స్ 70ఎఎ స్క్రీన్లపై ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు భారీగా ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో ఐమ్యాక్స్ 70ఎఎ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నట్లు సమాచారం.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314